క్లుప్తంగా

లీకేజీతో ఏలేరు నీరు వృథా



లీకేజీ వల్ల వృథాగా పోతున్న ఏలేరు కాలువ నీరు

నాతవరం: లీకేజీల కారణంగా ఏలేరు కాలువ నీరు నిత్యం వృథాగా పోతోంది. రాజుపేట అగ్రహారం సమీపంలో తాండవ నదిపై ఆక్వా డెక్ట్ నిర్మాణం ఉంది. ఇక్కడ కాలువ శిథిలం కావడంతో లీకేజీ ద్వారా నీరు వృథా అవుతోంది. అదే విధంగా గాంధీనగరం గునుపూడి పెదగొలుగొండపేట, ఎ.శరభవరం, చినగొలుగొండపేట, మన్యపురట్ల గ్రామాల వద్ద కూడా కాలువ శిథిలమై నీరు వృథాగా పోతోంది. అధికారులు స్పందించి లీకేజీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రైతుల సమక్షంలోనే రాళ్లు ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న ఆర్డీవో జయరాం

మాకవరపాలెం: రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లను రైతుల సమక్షంలో పక్కాగా ఏర్పాటు చేయాలని నర్సీపట్నం ఆర్డీవో జయరాం సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని వెంకన్నపాలెంలో జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో రీ సర్వే పూర్తి కావడంతో సరిహద్దు రాళ్లు వేసే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆర్డీవో బుధవారం పరిశీలించారు. త్వరితగతిన ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తహసీల్దార్ ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ నిర్వహణ భేష్



రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌డీవో ఉదయశ్రీ

మాడుగుల: మండలంలో జమ్మాదేవిపేట గ్రామ సచివాలయాన్ని డీఎల్‌డీవో ఎం.ఉదయశ్రీ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అటెండన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, రికార్డులు పరిశీలించారు. సచివాలయ నిర్వహణ బాగుండడంతో సెక్రటరీ రమేష్‌ను అభినందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడంతో పాటు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా సచివాలయ సిబ్బంది పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోలుగుంట పీఏసీఎస్ చైర్మన్‌కు సత్కారం



రోలుగుంట పీఏసీఎస్ చైర్మన్ తాతబాబును సత్కరిస్తున్న నాయకులు

రోలుగుంట: మండల కేంద్రం రోలుగుంట పీఏసీఎస్ చైర్మన్‌గా నియమితులైన మద్దు తాతబాబును బుధవారం పలువురు నాయకులు కలిసి సత్కరించారు. ఆయనను సత్కరించిన వారిలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతల లక్ష్మీ శ్రీనివాస్, మండల యువజన అధ్యక్షుడు మద్దు శివకుమార్, రోలుగుంట మహిళా కన్వీనర్ మద్దు రమణమ్మ, యువజన పార్టీ లీడర్ దోసపత్ని రాజు, ఉలబాల రాము, చంటమ్మ శ్రీను తదితరులు ఉన్నారు.

విజేతలకు బహుమతులు

ఎస్.రాయవరం : పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగివున్న మేధాశక్తిని వెలికి తీయొచ్చని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. సమతా సైనిక్ దళ్ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బుధవారం విజేతలకు అడ్డురోడ్డులో ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విజేతల్ని అభినందిస్తూ, చక్కగా కృషి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలషించారు.

తరగని ఆదరణ

- గురుకులాల్లో అధునాతన విద్యా బోధన
- చక్కటి విద్య.. మెరుగైన ప్రగతి.. క్రీడాసాధన



ఎంజేపీ బాలుర గురుకుల విద్యాలయం



విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు



క్రీడల్లో తర్ఫీదు పొందుతున్న విద్యార్థులు

నర్సీపట్నం: నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే రకరకాల కోర్సులు, ర్యాంకుల చిట్టాలతో ప్రైవేటు విద్యాసంస్థల సిబ్బంది ఊరూరా తిరుగుతుంటారు. మరో పక్క ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి అంటూ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు బడిబాట వంటి కార్యక్రమాలతో విద్యార్థుల కోసం అన్వేషిస్తుంటారు. అయితే మహాత్మా జ్యోతిబాపూ బీసీ గురుకుల విద్యాలయాల్లో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉన్నత ప్రమాణాలు.. ఉత్తమ ఫలితాలు.. విద్యార్థుల్లో క్రమశిక్షణ.. పసందైన భోజనం.. క్రీడలు, వివిధ అంశాల్లో తర్ఫీదు, ఉత్తమ ఫలితాలు.. అన్నింటికీ మించి ఉజ్వల భవితకు చక్కటి మార్గనిర్దేశం ఉండటంతో ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలకు ఆదరణ పెరుగుతోంది. రూ. లక్షలు వెచ్చించినా ప్రైవేటు పాఠశాలల్లో అందని నాణ్యమైన విద్య గురుకులాల్లో ఉచితంగా పేద పిల్లలకు అందుతోంది. దీంతో గురుకుల పాఠశాలల్లో సీట్లకు డిమాండ్ పెరుగుతోంది. గత రెండేళ్లుగా లాటరీ పద్ధతిలో విద్యార్థులకు సీట్లు కేటాయించేవారు. సీట్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులచే సిఫారసులు చేయించేవారు. దీంతో వచ్చే విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులకు సీట్లు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. గురుకులాల్లో 5వ తరగతి, ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ప్రభుత్వం ఈ నెల 16వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించింది.

పెరుగుతున్న డిమాండ్

గురుకులంలో సీటు దక్కితే చాలు అన్న పరిస్థితి తల్లిదండ్రుల్లో ఏర్పడిందంటే గురుకుల విద్యార్థుల ప్రగతే ముఖ్య కారణమని చెప్పొచ్చు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందిస్తున్నారు. ప్రత్యేకమైన మెనూ, విద్యార్థులకు అర్థవంతమైన బోధన.. తద్వారా సాధిస్తున్న విజయాలతో గురుకులాలకు ఆదరణ పెరుగుతోంది.

జిల్లాలో నర్సీపట్నం, తానాం, చోడవరం, అనకాపల్లిలో గురుకుల విద్యాలయాలు ఉన్నాయి. వీటిలో బాలికలు 2, బాలురు 2 ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 5వ తరగతి 200, ఇంటర్ మొదటి ఏడాది 160 సీట్లు ఉన్నాయి.

ఉజ్వల భవిత..



ప్రభుత్వం పేదపిల్లల ఉజ్వల భవితను కాంక్షిస్తూ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందిస్తోంది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. ఐదో తరగతి, ఇంటర్ ప్రవేశానికి డిమాండ్ పెరిగింది. సంస్థ రాష్ట్ర సెక్రటరీ కృష్ణమోహన్ ఆదేశాల మేరకు ప్రవేశ పరీక్ష నిర్వహించాం. వేసవి సెలవుల అనంతరం జాయినింగ్ ప్రక్రియ చేపడతాం.

ఎస్.వెంకటరెడ్డి, ఎంజేపీ బీసీ గురుకులాల జిల్లా కన్వీనర్, ప్రిన్సిపాల్, నర్సీపట్నం

జోరుగా 'మా నమ్మకం నువ్వే జగన్'



అవురువాడలో సంక్షేమ లబ్ధిని మహిళకు వివరిస్తున్న నాయకులు



గొండుపాలెంలో ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న మాజీ సర్పంచ్ శ్రీను, లక్ష్మణరావు

కె.కోటపాడు : సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పాలనతో ప్రజల్లో ఎనలేని ఆనందం వ్యక్తం అవుతోందని గొండుపాలెం మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, బండారు లక్ష్మణరావు అన్నారు. గొండుపాలెం, మురుగుపాలెం గ్రామాల్లో బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. గృహసారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లిన శ్రీను, లక్ష్మణరావు ప్రజలకు జరిగిన మంచిని వివరించారు. ఆయా కుటుంబాల అంగీకారంతో మిస్డ్‌కాల్ ఇప్పించి, ఇంటికి, సెల్‌ఫోన్‌కు స్టిక్కర్లు అంటించారు. మాజీ గోవాడ సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ దొగ్గ ఉమాశంకర్ పాల్గొన్నారు.

పలు పంచాయతీల్లో..

మాడుగుల రూరల్: గిరిజన గ్రామమైన అవురువాడ పంచాయతీ పరిధిలో శివారు గ్రామాలైన సీతబందల, తిరువాడ, అవురువాడ ప్రాంతాల్లో బుధవారం ఎంపీటీసీ సభ్యుడు చదల కృష్ణందొర, మాజీ సర్పంచ్ కిముదు త్రిమూర్తులు (కోటి), పార్టీ సీనియర్ నాయకులు బన్నీ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు జగనే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. అలాగే జి. అగ్రహారంలో ఎంపీటీసీ సభ్యురాలు ఆర్లె మాధవి, నాయుడు, సర్పంచ్ నందారపు మంగమ్మ పాల్గొన్నారు. చింతలూరులో సర్పంచ్ కాళింగ శకుంతల, మాజీ సర్పంచ్ కళ్యాణ రాజు తదితరులు నిర్వహించారు.

బుచ్చెయ్యపేటలో..

బుచ్చెయ్యపేట : మండలంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. వడ్డాది, బంగారుమెట్ట, ఎల్‌బీ పురం, శింగవరం, పొట్టిదొరపాలెం, భీమవరం, కుముదాంపేట గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, వడ్డాది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొండా నారాయణమూర్తి, మండల సచివాలయ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ప్రజలు వైఎస్సార్ ప్రభుత్వ పాలన బాగుందని.. మరలా ఈ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నామని తెలపడంతో నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. సాయం రమేష్, యెనుముల వాసు, అప్పలనాయుడు పాల్గొన్నారు.



వడ్డాదిలో ప్రభుత్వ పథకాలపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అమ్మో.. ఎండలు



ఎండలకు నిర్మానుష్యంగా మారిన కె.కోటపాడు రోడ్డు

కె.కోటపాడు : ఎండలతో ప్రజలు రోడ్లపైకి రావాలంటేనే భయాందోళనలు చెందుతున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు, వాహనచోదకుల రాకపోకలు పెద్దగా లేక ఆయా సమయాల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండల కారణంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఘనంగా దుర్గాలమ్మ పండగ



దుర్గాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

మాకవరపాలెం: మండల కేంద్రంలో దుర్గాలమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఏటా గంధం అమావాస్య రోజున స్థానికులు దుర్గాలమ్మ పండగను నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో బుధవారం అమ్మవారి పండగను వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు, మజ్జిగ పంపిణీ చేశారు. పీపీ అగ్రహారంలో కూడా నూకాలమ్మ పండగను స్థానికులు ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

మాకవరపాలెం: సంపద కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని జిల్లా కో ఆర్డినేటర్ నాగలక్ష్మి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న స్వచ్ఛ సంకల్పంపై సమీక్షించారు. గ్రామాల్లో ఉన్న చెత్త సంపద కేంద్రలను వినియోగంలోకి తీసుకు రావడంతో పాటు ఎక్కడా చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణశ్రీ, ఈవోపీఆర్‌డీ సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

నేడు పెదగోగాడలో గడప గడపకు కార్యక్రమం

చీడికాడ: మండలంలోని పెదగోగాడ పంచాయతీలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు తెలిపారు. ఉదయం 7 గంటలకే కార్యక్రమం ప్రారంభమవుతుందని, ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజరవుతారని తెలిపారు. ఆయన చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహిస్తారన్నారు. పార్టీ శ్రేణులు హాజరు కావాలని ఆయన కోరారు.

బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

కె.కోటపాడు : ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని సీపీఎం నాయకుడు యర్రా దేముడు అన్నారు. కింతాడలో బుధవారం జరిగిన ప్రచార భేరిలో పాల్గొన్న ఆయన ఉపాధి కూలీలను కలిసి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీలతో పాటు విశాఖకు రైల్వే జోన్ ఇచ్చేంత వరకూ సీపీఎం పోరాడుతుందని తెలిపారు.

మేడివాడలో..

రావికమతం: ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తోన్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం అంటూ సీపీఐ నాయకులు, కార్యకర్తలు బుధవారం మేడివాడలో నినాదాలు చేశారు. ఈ నెల 14 నుంచి 30 వరకూ నిర్వహిస్తోన్న ప్రజాభేరి కార్యక్రమం మేడివాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు డీసీహెచ్ క్రాంతి, పార్టీ మండల కార్యదర్శి జి.జోగిరాజు, శ్రీరామ్మూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

23న అంబేడ్కర్ గురుకులం ప్రవేశ పరీక్ష

దేవరాపల్లి: అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల పరిధిలో గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం, కళాశాలలో ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఈ నెల 23న పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెనుగుపూడి గురుకులం ప్రిన్సిపాల్ సీహెచ్ రవీంద్రనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏపీజీపీ సెట్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్షకు అరగంట ముందుగా చేరుకోవాలన్నారు.

కాశీపురం రామాలయానికి రూ. 1.2 లక్షల విరాళం

దేవరాపల్లి: కాశీపురంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి గ్రామానికి చెందిన రిటైర్డ్ డిప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ అధికారి దేవుపల్లి వీరేశు 1,02,111 రూపాయలు రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. అలాగే అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు ఫణి యాదవ్, భీమయ్య, గోవింద తదితరులు సమకూర్చిన రూ. 20,116 నగదును సైతం వీరేశు రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు వీరేశును అభినందించారు.

ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలపై అవగాహన



ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న రాజేశ్వరరావు

మాడుగుల: జాతీయ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై ఆసుపత్రి సిబ్బందికి అవగాహన కల్పించి.. మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఫైర్ అధికారి రాజేశ్వరరావు, లీడింగ్ ఫైర్‌మెన్ జె.శ్రీను, డ్రైవర్ పీఎస్ఎస్ వర్మ, సిబ్బంది మూర్తి, కె. నారాయణ, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు



ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ద్రవం అందిస్తున్న దృశ్యం

మాడుగుల: మండలంలో జమ్మాదేవిపేటలో జోరుగా ఉపాధి పనులు జరుగుతున్నాయి. ఎండలు మండిపోతుండడంతో కూలీలకు వడదెబ్బ తగలకుండా.. వైద్యసిబ్బంది సలహాతో వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, సర్పంచ్ కొసిరెడ్డి కృష్ణమూర్తి సుమారు 100 మంది కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణపై అధికారుల ఉక్కుపాదం



ఆక్రమణదారులను తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ అధికారులు

నాతవరం: మండలంలోని చెర్లోపాలెం పంచాయతీలో చెరువు గర్భాన్ని ఆక్రమించుకుని కొందరు సాగు చేస్తుండగా తహసీల్దార్, నర్సీపట్నం ఆర్డీవో స్వయంగా సర్వే చేయించి ఆక్రమణదారులను తొలగించారు. అలాగే పి.జగ్గంపేట, ఎంబీ పట్నం, ఏపీ పురం, వైడీ పేట తదితర ప్రాంతాల్లో కూడా ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ పి.కనకారావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ భూమిలో ఆక్రమణదారులను తొలగిస్తామని, హెచ్చరిక బోర్డులు తొలగించి మళ్లీ ఆక్రమిస్తే పోలీసు కేసులు పెడతామని హెచ్చరించారు.

వేసవిలో పిల్లల ఆరోగ్య రక్షణకు జాగ్రత్తలు తప్పనిసరి



ఎం. కోడూరు అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు రాజేశ్

మాడుగుల రూరల్: వేసవిలో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు జాగ్రతలు తీసుకోవాలని ఎం. కోడూరు పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేశ్ పేర్కొన్నారు. ఎం. కోడూరు 1వ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం వేసవిలో తీసుకోవలసిన జాగ్రతలుపై అవగాహన కల్పించారు. వైఎస్ఆర్ పోషణతో అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం అవుతున్నాయని, వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కోరుకొండ జగదీశ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పి. రామలక్ష్మి, పడాల పద్మావతి, కోలా కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత



బాధిత కుటుంబానికి బీమా నగదు అందజేస్తున్న ఎంపీపీ రామధర్మజ తదితరులు

మాడుగుల: స్థానిక జగ్గన్న సావిడికి చెందిన కోన సంతోష్ ఇటీవల మృతి చెందారు. దీంతో బుధవారం ఎంపీపీ వేమవరపు రామధర్మజ వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద సంతోష్ భార్య శంకరికి రూ. 10 వేల నగదు అందజేశారు. మిగిలిన రూ. 90 వేలు బ్యాంకు ఖాతాకు జమ కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, వైఎస్సార్ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభోత్సవానికి సన్నాహాలు



ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న తోటాడ సచివాలయం

మునగపాక : మండలంలోని తోటాడ సచివాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా రూ.40 లక్షల వ్యయంతో సచివాలయాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే.త్వరలో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబురాజు) చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం సచివాలయ ప్రాంగణాన్ని జేసీబీ సాయంతో శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాము, వార్డు సభ్యుడు మళ్ల మహాలక్ష్మినాయుడు, వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డేడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి



అప్పారాయుడుపాలెంలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ వెంకటేష్

రాంబిల్లి : ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలని దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్.వెంకటేష్ సూచించారు. అప్పారాయుడుపాలెంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత, వడగాడ్పుల దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా ఉండవచ్చునన్నారు. కార్యక్రమంలో దిమిలి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకుడు సుందరపు బాబు పాల్గొన్నారు.

విశాఖ రైతుబజార్లలో అవకాశం కల్పించాలి



జేసీకి వినతిపత్రం అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ

కె.కోటపాడు : కె.కోటపాడు మండలంలో రైతులు ప్రధానంగా సాగు చేసే కూరగాయల పంటలను విశాఖలో గల రైతు బజార్లలో విక్రయించుకునే అవకాశం కల్పించాలని జెడ్పీటీసీ సభ్యురాలు ఈర్లె అనురాధ విశాఖపట్నం కలెక్టరేట్‌లో బుధవారం జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అలాగే కె.కోటపాడు రైతులకు రైతుబజార్ కార్డులు మంజూరు చేయాల్సిందిగా కోరినట్లు తెలిపారు.

మోదకొండమ్మ ఆలయానికి నూతన హుండీ



మోదకొండమ్మ ఆలయం నూతన హుండీ

మాడుగుల రూరల్ : కేజేపురంలో గల మోదకొండమ్మ ఆలయానికి గ్రామస్తులు, భక్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు రూ. రూ. 24000 వ్యయంతో హుండీ తయారు చేయించారు. దీనిని ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వచ్చే నెల 1న ఆవిష్కరిస్తామని బుధవారం తెలిపారు.

గంధం అమావాస్య వేడుకలు నేడు

ఎస్.రాయవరం : మండలంలోని పలుగ్రామాల్లో గంధం అమావాస్య వేడుక ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. ఎస్.రాయవరంతో పాటు కొరుప్రోలు, పేటసూదిపురం గ్రామాల్లో శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం జాతరను పురస్కరించుకుని పురవీధుల్లో విద్యుత్ సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు. కొరుప్రోలు గ్రామంలో బుధవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. రాత్రికి భారీ బాణసంచా కాల్చి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రకటన

అనకాపల్లి జిల్లా, రావికమతం మండలం, రావికమతం గ్రామ కాపురస్తులు అయిన కంచిపాటి సత్యన్నారాయణ, S/o. రామునాయుడు గారు నా క్లయింటు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచి నందు హౌసింగ్ లోను నిమిత్తమై రిజిష్టర్డు దస్తావేజు నెం. 643/2015రు ప్రకారం దఖలుపడిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై హౌసింగ్ లోను మంజూరు చేయమని దరఖాస్తు చేసుకొనియున్నారు.

అయితే పైన తెలిపిన రిజిష్టర్డు దస్తావేజు నెం. 643/2015రు ఒరిజినల్ కాపీ పోయినది. సదరు పైన తెలిపిన ఆసామి అయిన కంచిపాటి సత్యన్నారాయణ గారు పై ఒరిజినల్ డాక్యుమెంట్ పోయిన విషయం రావికమతం పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేయగా సదరు పోలీసు వారు దస్తావేజు నెం. 643/2015రు ఒరిజినల్ డాక్యుమెంట్ దొరకలేదని సర్టిఫికెట్ కూడా ఇచ్చియున్నారు. దరిమిలా పై ఆసామి ఒరిజినల్ డాక్యుమెంట్ పోయిన విషయం పేపర్ ప్రకటన కూడా ఇచ్చియున్నారు. అయినా సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ దొరకలేదు.

అయితే పైన తెలిపిన ఆసామి అయిన కంచిపాటి సత్యన్నారాయణ, S/o. రామునాయుడు గారు నా క్లయింటు అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ నందు పై దస్తావేజు నెం. 643/2015రు ఆస్తిపై హౌసింగ్ లోను మంజూరు చేయమని దరఖాస్తు చేసుకొనియున్నారు. అయితే నా క్లయింటు వారు హౌసింగ్ లోను మంజూరు విషయంలో కాని, ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి విషయంలో కాని, ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వెంటనే మాకు తెలియజేయవలెను అని కోరడమైనది.

షెడ్యూలు

విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, చోడవరం సబ్ డి॥, రావికమతం మండలం, రావికమతం గ్రామం తాలూక జిరాయితీ మెట్టు సర్వే నెం.106-10Aలో చేరిన వార్డు నెం.1, బ్లాక్ నెం.1, వడ్డాది - నర్సీపట్నం రోడ్, డోర్ నెం. 1-100రు దరిని, య. 0.06టు లేక 290.4 చ॥గ॥లు, లేక 243.936 చ॥మీ॥ర్లు గల కాళీ స్థలంనకు **హద్దులు: ఉత్తరం:** సానుబిల్లి గోవిందరాజులు, ముచ్చకర్ల సత్యన్నారాయణ గార్ల తాలూక షెడ్లు, **దక్షిణం:** సి.సి. రోడ్డు, **తూర్పు:** కంచిపాటి జగన్నాధరావు గారి కాళీ స్థలం, **పడమర:** కంచిపాటి సత్యన్నారాయణ గారి కాళీ స్థలం.

నర్సీపట్నం
తేది : 19-04-2023
S.RAMUNAIDU, Advocate
Venkunaidu Peta, IInd Lane, Narsipatnam (Town), Anakapalli Dist-531116, (A.P.) Cell: 9849534122